రాగం: ఖమాస్

తాళం: ఆది

ఇందిరా నామమిందరికి

కుందనపు ముద్దవో గోవింద

1. అచ్చుతనామము అనంతనామము

ఇచ్చిన సంపద లిందరికి

నచ్చినసిరులు నాలుకతుదలు

కొచ్చికొచ్చీనో గోవిందా

2. వైకుంఠనామము వరదనామము

ఈకడనాకడ నిందరికి

వాకుదెరపులు వన్నెలు లోకాల

గూకులు వత్తులునో గోవిందా

3. పండరినామము పరమనామము

ఎండలువాపెడి దిందరికి

నిండునిధానమై నిలిచినపేరు

కొండలకోనేటివో గోవిందా